# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 14, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -13 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## చత్తీస్‌గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం ..

# 13 మంది దుర్మరణం

- ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు




- తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి
- మరో 30 మందికి గాయాలు
- రాయ్‌పూర్ - బలోద బజార్ మార్గంలో దుర్ఘటన

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



హైదరాబాద్: రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. భారత్-పాక్ ఉద్రిక్తతలు, దేశంలో జరిగిన పరిణామాల దృష్ట్యా సమావేశ మయ్యారు. రాష్ట్రంలోని పరిస్థితులను గవర్న ర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. కార్యక్ర మంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?..

## అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?...

## యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు.




యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్



# మీ సేవలు అసామాన్యం




- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం
- పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో పవన్ భేటీ
- విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులకు సత్కారం
- వైద్యరంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివన్న డిప్యూటీ సీఎం

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది

అమరావతి: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులను ఉపముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ... వైద్య రంగంలో

వివరాలు 2లో..



## అమెరికా-చైనా మధ్య చర్చలు

చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించింది

- వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత
- అమెరికా-చైనా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్..!
- వాణిజ్య యుద్ధ ఆందోళనల వేళ ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా రెండు రోజుల పాటు చర్చలు

2లో



## పీవోకేలో భారత్ ఆపరేషన్ సక్సెస్

## మా పోరాటం ఉగ్రవాదులపైనే..

## పాక్ నష్టానికి బాధ్యత వారిదే

పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయి

ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాం

పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని 'ఆపరేషన్ సిందూర్'పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు.



2లో

## రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు
- టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారు
- టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారు
- కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు

## పహల్గామ్ దాడి సాకుతోనే భారత్ మాపై దాడికి దిగింది

.. పాక్ ప్రధాని సంచలన ఆరోపణ

కాల్పుల విరమణ మా చారిత్రక విజయమన్న షెహబాజ్ షరీఫ్

తమ సైనిక ప్రతిస్పందన వల్లే కాల్పుల విరమణ అన్న పాక్ ప్రధాని

భారత సైనిక స్థావరాలను ధ్వంసం చేశామన్న షరీఫ్

పహల్గామ్ దాడిని భారత్ సాకుగా తీసుకుందని ఆరోపణ



2లో

ఢిల్లీ: ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడిని ఒక సాకుగా చూపి భారత్ తమ దేశంపై దాడికి పాల్పడిందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తమ దేశ 'చారిత్రక విజయం'గా అభివర్ణించారు. భారత దురాక్రమణకు తమ సైన్యం సమర్థవంతంగా బదులిచ్చిందని ప్రశంసించారు. కొన్ని రోజుల పాటు కొనసాగిన తీవ్ర

# సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్

## హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందన్న సీఎం
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళిక

వివరాలు 2లో..




సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదికగా వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి

హైదరాబాద్: ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "తెలంగాణ రైజింగ్" అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు. నానక్‌రామ్‌గూడలో సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు. "హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, ఏఐ -రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి.




## బంగ్లాదేశ్ హసీనా బిగ్ షాక్

షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేధం

ఉగ్రవ్యతిరేక చట్టం నిబంధనల ప్రకారం అవామీ లీగ్‌ను నిషేధించినట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటన

సలహాదారుల మండలి(కేబినెట్) నిర్ణయం మేరకే నిషేధం విధించామని, నిషేధానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ఇస్తాం

## ఓ వైపు భానుడి భగభగలు..

# మరో వైపు వరుణుడి ప్రతాపం..!

దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది

పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి

ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదు



ఢిల్లీ: దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది. పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. అదే సమయంలో ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో వాయువ్య భారతంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే మూడు నుంచి ఐదురోజులు 4 నుంచి 6 డిగ్రీల వరకు పెరగవచ్చని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా మరియు జార?ండ్‌లలో ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల వరకు పెరుగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆయా ప్రాంతాల్లో

మిగతా..2లో

## పాక్ తో చర్చల్లో బిగ్ ట్విస్ట్, ప్రధాని పట్టు



లక్ష్యంతోనే చర్చలు వాయిదా

రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు

- అనూహ్య పరిణామాలు..!!

భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందనకు అనుగుణంగానే నడుచుకోవాలని త్రివిధ దళాలకు ప్రధాని స్పష్టం

పాక్ ను పూర్తిగా ఫిక్స్ చేసే

ఢిల్లీ: భారత్ - పాక్ చర్చల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు జరగాల్సి ఉంది. ప్రధాన మోదీ ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసారు. చర్చల వేళ తన వైఖరిని తేల్చి చెప్పారు. భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందనకు అనుగుణంగానే నడుచుకోవాలని త్రివిధ దళాలకు ప్రధాని స్పష్టం చేసారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో,

మిగతా..2లో

### పహల్గామ్ దాడి సాకుతోనే

# భారత్ మాపై దాడికి దిగింది

మొదటి పేజి తరువాయి




కొన్ని రోజుల పాటు కొనసాగిన తీవ్ర సరిహద్దు ఉద్రిక్తతల అనంతరం భూమి, గాలి, సముద్ర మార్గాల ద్వారా అన్ని రకాల సైనిక చర్యలను నిలిపివేయడానికి భారత్, పాకిస్థాన్ అంగీకరించిన కొన్ని గంటలకే షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన ప్రసంగంలో జాతీయవాద అంశాలను ప్రముఖంగా ప్రస్తావించిన ఆయన "మా చర్య విద్వేషం, దురాక్రమణ, మత మూర?త్వంపై జరిగింది. ఇది మా సూత్రాలకు, గౌరవానికి దక్కిన విజయం. ఒక గౌరవప్రదమైన దేశానికి తగిన శత్రువుతో మేం దీన్ని చేశాం. ఇది కేవలం సాయుధ బలగాల విజయం మాత్రమే కాదు, మొత్తం జాతి విజయం" అని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇస్లామాబాద్ చొరవతో జరిగిన దౌత్యపరమైన అవగాహన కాదని, పాకిస్థాన్ సైనిక పరాక్రమం వల్లే సాధ్యమైందని షరీఫ్ తన టెలివిజన్ ప్రసంగంలో చిత్రీకరించే ప్రయత్నం చేశారు. "శత్రువుకు బాగా అర్థమయ్యే భాషలోనే సమాధానం చెప్పాలని మేం నిర్ణయించుకున్నాం" అని ఆయన ప్రకటించారు. పాకిస్థాన్ "ఆత్మగౌరవం, నిజాయితీ కలిగిన దేశం" అనడానికి ఈ ఒప్పందమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తమ సాయుధ బలగాలు భారత్ వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలను ధ్వంసం చేశాయని షరీఫ్ ఘనంగా ప్రకటించారు. అయితే, ఈ ఆరోపణలను భారత అధికారులు కల్పితాలుగా కొట్టిపారేశారు. దాదాపు 20 నిమిషాల తన ప్రసంగంలో షరీఫ్ మొత్తం విషయాన్ని మార్చివేసేందుకు ప్రయత్నించినట్లు కనిపించింది. పహల్గామ్ ఘటనను సాకుగా చూపి భారత్ తమపై 'అన్యాయమైన యుద్ధం' ప్రకటించిందని, పాకిస్థాన్‌ను బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. భారత బలగాలు పౌరులు, మసీదులు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలను భారత్ తప్పుడు ప్రచారంగా ఖండించింది. వాస్తవానికి, క్షేత్రస్థాయి దృశ్యాలు భారత వైమానిక స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని, మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని చూపించాయి. ఇది షరీఫ్ వాదనలకు విరుద్ధంగా ఉంది. అంతేకాకుండా కాల్పుల్లో పాకిస్థాన్ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేలా ప్రతీకార చర్యలు పద్ధతి ప్రకారం చేపట్టామని భారత ప్రభుత్వం తెలిపింది.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

మొదటి పేజి తరువాయి



వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని తెలిపారు. మహమ్మారి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నర్సులు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇక, ఇటీవల సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ పాఠశాలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తర్వాత ఆసుపత్రిలో చేరాడని, అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి వారి కష్టం గుర్తుకొచ్చిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని జనసేనాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఓ వైపు భానుడి భగభగలు.. మరో వైపు వరుణుడి ప్రతాపం..!

మొదటి పేజి తరువాయి

ఆయా ప్రాంతాల్లో పలుచోట్ల వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఆదివారం నుంచి గురువారం వరకు పశ్చిమ బెంగాల్, బిహార్, జార?ండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలులుంటాయని పేర్కొంది. వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ కారణంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని తెలిపింది. ఉత్తర పాకిస్తాన్ సమీపంలో తుఫాను చురుగ్గా ఉందని.. దాంతో పాటు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. దాంతో ఆది, సోమవారాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోనూ పలుచోట్ల వానలు కురుస్తాయని అంచనా వేసింది. రాబోయే ఐదు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపురలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. దాంతో వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో దక్షిణ భారతంలోనూ రాబోయే రెండురోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడులోని తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడేందుకు అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. హిమాచల్‌లో వర్షం, హిమపాతం కారణంగా చలి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే కేరళను తాకుతాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

### సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో

# జీసీసీ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తాం. తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లో గానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. స్వయం సహాయ సంఘాల ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోంది. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నాం. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం. భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా 'ఏఐ సిటీ' కూడా ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ ? 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే ?1.78 లక్షల కోట్ల



పెట్టుబడులు తెలంగాణకు లభించాయి." అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ సమీర్ ధీర్ గారితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పాక్ తో చర్చల్లో బిగ్ ట్విస్ట్, ప్రధాని పట్టు

మొదటి పేజి తరువాయి

ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో, చర్చల వేళ తదుపరి పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

మోదీ కీలక సమీక్ష

ఇండో, పాక్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ సమావేశం వాయిదా పడింది. ప్రధాని మోదీ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ భేటీ అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత్, పాక్ చర్చల నేపథ్యంలో వివిధ అంశాల పై వీరు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రక్షణ ఉన్నతాధికారులతో ప్రధాని నిర్వహించిన రెండో కీలక భేటీ ఇది. ఇలా వరుస భేటీలతో పాక్ పైన ఒత్తిడి పెంచే వ్యూహాలకు మోదీ పదును పెడుతున్నారు. భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందించాల్సిన అవసరం ఏర్పడింది. పాక్ ను పూర్తిగా ఫిక్స్ చేసే లక్ష్యంతోనే చర్చలు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

భారత్ కీలక డిమాండ్లు

రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు జరుగుతున్నాయి. 48 గంటల పాటు కాల్పుల విరమణ, కొనసాగిం , ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలపై ఇరు దేశాలు చర్చించనున్నాయి. కాగా, ఈ చర్చల సమయంలో



భారత్ తమ డిమాండ్స్ ఏంటనేది తేల్చి చెప్పింది. కాల్పుల విరమణ కోసం భారత్ ప్రధానితో అమెరికా వైస్ ప్రెసిడెంట్ వాన్స్ మాట్లాడిన సమయంలోనే కొన్ని అంశాల పైన స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో ప్రధానంగా పాక్ లో ఉన్న మసూద్ అజార్ తో పాటుగా టాప్ ఉగ్రవాదులను అప్పగించా లనేది ప్రధాన డిమాండ్ గా ఉంది. అదే సమయంలో పీఓకే ను పాక్ ఖాళీ చేయాల్సిందేనని మోదీ తేల్చి చెప్పినట్లు సమాచారం.

పాక్ మళ్లీ రెచ్చగొడితే

కాల్పుల విరమణ నిర్ణయం తరువాత భారత్ సరిహద్దు ప్రాంతాల్లో రెచ్చగొట్టే చర్యలకు దిగింది. డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. భారత సైన్యం వాటిని ధీటుగా తిప్పి కొట్టింది. ఇక, ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుం నే చర్చలు జరగాలని భారత్ స్పష్టం చేసింది. కాల్పుల విరమణ వేళ జరుగుతున్న ఈ చర్చల్లో భారత్ తమ వైఖరి స్పష్టం చేసేందుకు సిద్ధం అవుతోంది. ఉగ్రవాదుల విషయంలో భారత్ కఠినం ఉంటామనే సంకేతాలు ఇవ్వనుంది. ఇదే సమయంలో పాక్ లో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులను అప్పగించే అంశం పైన భవిష్యత్ లోనూ పట్టుబట్టాలని భావిస్తోంది. దీంతో, చర్చలకు ముందే భారత్ డీజీఎంఓ మీడియా సమావేశంలో తమ వైఖరి స్పష్టం చేయనున్నారు. దీంతో, ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

### మా పోరాటం ఉగ్రవాదులపైనే..

# పాక్ నష్టానికి బాధ్యత వారిదే

మొదటి పేజి తరువాయి



దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.

పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి

"పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈ ఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్-15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం" అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.

పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం.. వైస్ అడ్మిరల్ ప్రమోద్

భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. "వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది" అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చిందని.. ఉగ్రవాదులు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ అన్నారు.

## సేవారత్న డాక్టర్ నండూరి కార్తీక్ జన్మదిన వేడుకలు

### - ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా సేవలు
### - అనాథ పిల్లలకు వృద్దులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహణ
### - అభిమానుల నుండి శుభాకాంక్షల వెల్లువ



జనం రిపోర్టర్ బాపట్ల జిల్లా వేమూరు మండలం, కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నండూరి కార్తీక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మొదట కొల్లిపర్ర మండలం చివలూరు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం ప్రారంభించి 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేసి, కళ్ళజోళ్ళు అవసరం అయినవరికి కళ్ళజోళ్ళు అందజేశారు. అనంతరం తెనాలి కటేవరం కాలువ కట్ట వెంబడి నివసించే అనాథ పిల్లలకు మరియు చెంచుపేట లోని అమ్మ వృద్దుల ఆశ్రమంలో వృద్దుల మధ్య కేట్




కట్ చేసి వారికి తినిపించి, వారి మధ్య ఆనందంగా గడిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ నండూరి కార్తీక్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నిరాశ్రయులు ఎవరు ఆకలితో ఉండకూడదని అలాంటి నిరాశ్రయులకు, అనాధలకు సేవా చేయడానికి కార్తీక్ ఫౌండేషన్ సేవా సంస్థ పనిచేస్తుందని, సంస్థ ద్వారా నిర్వహించే వైద్య సేవలు కూడా ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిర్వహించిన తన అభిమానులను అభినందించారు.. ఈ కార్యక్రమం లో వైద్య బృందం అన్ని యార్లగడ్డ, సుభాని, యంద్రపాటి అశోక్ కుమార్, కార్తీక్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై

# శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. "టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలి. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యత? నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

**పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం..**

నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నా" అని కవిత తెలిపారు.

### చత్తీస్‌గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం ..

# 13 మంది దుర్మరణం

:చత్తీస్‌గఢ్: చత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రాయ్‌పూర్ - బలోద బజార్ మార్గంలో ఈ రోజు వేకువజామున జరిగిన ఈ దుర్ఘటనలో 13 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని అతివేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు. బాధితులు ఓ వివాహ వేడుకకు హాజరై చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్ వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బంగ్లాదేశ్ హసీనా బిగ్ షాక్

### షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేదం

ఢాకా/న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ మహిళా ప్రధానమంత్రి షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేధించింది. ఉగ్రవ్యతిరేక చట్టం నిబంధనల ప్రకారం అవామీ లీగ్‌ను నిషేధించినట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. సలహాదారుల మండలి(కేబినెట్) నిర్ణయం మేరకే నిషేధం విధించామని, నిషేధానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. అవామీ లీగ్, ఆ పార్టీ అగ్ర నేతలపై అంతర్జాతీయ నేరాల ట్రిబ్యూనల్‌లో కొనసాగుతున్న కేసుల విచారణ ముగిసేదాకా ఈ రాజకీయ పార్టీపై నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. షేక్‌హసీనా సారథ్యంలోని ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 2024 జూలైలో ఉద్యమించిన విద్యార్థి సంఘాలు, నేతలు, సాక్షుల భద్రత, పరిరక్షణ కోసం అవామీ పార్టీపై నిషేధాజ్ఞలు అమలుచేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 1949లో అవామీ లీగ్ పార్టీ ఏర్పడింది. తూర్పు పాకిస్తాన్‌లోని బెంగాలీలకు స్వయంప్రతిపత్తి హక్కులు దఖలుపడాలన్న లక్ష్యంతో అప్పట్లో అవామీ లీగ్ ఉద్యమం చేసింది. చివరకు స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావానికి కారణమైంది.

# వాణిజ్య యుద్ధానికి తెర పడేనా?

### అమెరికా- చైనా అధికారుల టారిఫ్ చర్చలు మొదలు

జెనీవా: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా ట్రెజరీ కార్యదర్శి, అత్యున్నత వాణిజ్య ప్రతినిధి ఉన్నతస్థాయి చైనా అధికారులతో చర్చలు ప్రారంభించారు. ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌లు ప్రీమియర్ హీ లిఫెంగ్ నేతృత్వంలోని చైనా ప్రతినిధి బృందంతో సమావేశాలు ప్రారంభించారని చైనాకు చెందిన షిన్హువా న్యూస్ ఏజెన్సీ తెలిపింది. రెండు వైపుల దౌత్యవేత్తలు కూడా చర్చలు ప్రారంభమయ్యాయని ధ్రువీకరించారు. చర్చలు ఎక్కడ జరుగుతున్నాయనే కచ్చితమైన ప్రదేశాన్ని మాత్రం వారు బహిర్గతం చేయలేదు. ఈ టారిఫ్ చర్చలు పురోగతి సాధించే అవకాశం కనిపిస్తోందని సమాచారం. రెండు దేశాలు ఒకదానికొకటి విధించుకున్న భారీ టారిఫ్‌లు తగ్గించుకుంటాయనే ఆశలు చిగురిస్తున్నాయి. ఇది ప్రపంచ మార్కెట్లు, పసిఫిక్ మహాసముద్రం రెండు వైపులా అమెరికా-చైనా వాణిజ్యంపై ఆధారపడిన కంపెనీలకు ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి విదితమే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు.

# అమెరికా-చైనా మధ్య చర్చలు

### చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించింది

ఢిల్లీ: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత చూపించినట్లు సమాచారం. చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తాజాగా ప్రకటించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను (అమెరికా కాలమానం ప్రకారం) మీడియాకు వెల్లడిస్తామని తెలిపారు. వాణిజ్య యుద్ధ ఆందోళనల వేళ ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయి. స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్.. చైనా ప్రతినిధులతో సమావేశమయ్యారు. దీనిపై బెసెంట్ మాట్లాడుతూ.. చర్చలు ఫలప్రదంగా జరిగాయని తెలిపారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఇరుదేశాలు పరస్పరం విధించుకున్న టారిఫ్‌లు భారీ స్థాయిలోనే ఉన్నాయని, వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే, సుంకాల తగ్గింపునకు అంగీకరించారా లేదా? అన్న వివరాలను ఆయన వెల్లడించలేదు. అనంతరం గ్రీర్ స్పందిస్తూ.. ఇరుదేశాల మధ్య 1.2 ట్రిలియన్ డాలర్ల వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు ఇరువైపులా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా దీనిపై ట్రూత్ వేదికగా పోస్ట్ చేశారు. "చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది" అని ఆయన రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు. ఇదిలాఉండగా.. భారత్ సహా ఇతర దేశాలతోనూ త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని శ్వేతసౌధం ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెత్ వెల్లడించారు.

## యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?..

:ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్ ఇచ్చారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదు.. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఏంటో ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే తాజాగా మాట్లాడుతూ.. 'భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై అందరూ మాట్లాడుతున్నారు. అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?. యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?. యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటాను. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. చిన్నపిల్లలు సైతం బిక్కుబిక్కుమంటూ రాత్రి పూట ఆశ్రయ కేంద్రాలకు పరిగెత్తాల్సి పరిస్థితులు ఉంటాయి. ఇవేవీ మిగతా వారికి తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు దాడుల కారణంగా పిల్లలు సైతం తీవ్రంగా గాయపడతారు. యుద్ధం ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది. యుద్ధమంటే ఖరీదైన వ్యాపారం' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు ఆపరేషన్ సిందూర్‌పై మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. దీంతో, ఆయన కామెంట్స్‌పై తీవ్రమైన చర్చ జరిగింది. మరోవైపు.. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో భిన్న వ్యాఖ్యలు వినిపించాయి. ఈ ఒప్పందానికి భారత్ ఎందుకు ఒప్పుకుందని అటు ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో కొందరు ప్రశ్నించారు. ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా భారత్‌కు జరిగిన లాభమేంటి? అని కామెంట్స్ చేశారు.

## రైతుభరోసాకేంద్రాలద్వారా వరికోనుగోలు



సింగనమల ( జనం రిపోర్టర్ ) :కేంద్రాలు ఎర్పాటుచేసి 82కేజీలవరిబస్తాధర 2000రూ"లతో ప్రభుత్వముకోనుగోలుచేయాలిదఫేదార్ చిన్నప్పయాదవ్ ఏపిరైతుసంఘము జిల్లాఅద్యక్షుల ఎరైతుభరోసాకేంద్రాలలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐరైతుసంఘమ ఎఅద్వర్యంలోనిరసన శింగనమల తహశీల్దార్ గారికీవినతిపత్రముఇవ్వడముజరిగింది.తధనంతరము విలేకరులతోఏపీ రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ ,సింగనమల చెరువు ఆయకట్టు కింద దాదాపుగా 2000 ఎకరాల్లో వరి కోతల ప్రారంభమైనాయివాటితో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా వరి కోతలు తోపాటు రబీపంటలుప్రారంభమయినాయి కానీ గిట్టుబాటు ధర రైతులకు లభించడం లేదు ఈరోజు సింగనమల చెరువు అయుకట్టుకింద 82 కేజీల బస్తా ధర 1400 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారు దానివల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. ఈరోజు డీఏపీ బస్తా ధర 1500 పైగాఉంది ఆరుగాలము శ్రమించి కష్టపడి పంట పండిస్తే కనీసం మద్దతుధర కూడా అందడం లేదంటే రైతులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఒకసారి ఆలోచన చేయాలి ప్రభుత్వాలు పండించిన పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని మాటల తప్ప ఆచరణలో ఎక్కడ కూడా అమలు కాలేదు అందుకే డిమాండ్ చేస్తున్నాం వరి బస్తా ఆర్ ఎన్ ఆర్'నైస్ లు తోపాటు అన్నిరకాలరబీధాన్యం 82 కేజీల బస్తా కనీసం 2000 రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పండించిన పంటఅంతా కొనుగోలు చేయాలి మరియు రభీలో పండిన పంటలన్నీ రైతులు గిట్టుబాటు ధరలతో ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలి, మరియు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంఅన్నధాతసుఖీభవ 20 వేల రూపాయలు రైతులు అందించాలి రభీలో బోరుబావులు ఎండిపోయిపండ్లతోట రైతులు ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా పండ్ల మొక్కలను బ్రతికించాలి, మరియు చేనేత కార్మికులకు గత ప్రభుత్వంలో 26000 ఇస్తున్న దానికి రెట్టింపుగా సంవత్సరానికి 36 వేలు ఇస్తామన్న ప్రభుత్వ హామీను కూడా అమలు చేయాలని రైతులను చేనేత కార్మికులందరికీ ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పి మధు,తరిమెల చికెన్ భాషా,వెంకటరెడ్డి,నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మునుస్వామి,బండి వెంకట్రాముడు, రూప్లా నాయక్, జయరాం నాయక్ రవిరెడ్డి,మధురెడ్డి,మసూద్ వలి, రామాంజనేయులు రామకృష్ణ విజయ్ ,వేణు,తదితరులుపాల్గోనడమైనది.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుడిపల్లి దంపతులు.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) :ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళా సెక్రటరీ గుడిపల్లి వాణి మరియు గుంటూరు పట్టణ 56 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు గుడిపల్లి నవీన్ కృష్ణ కన్న అడ్వకేట్ మరియు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : పర్యావరణ పరిరక్షణకు గత 30 సంవత్సరములుగా కృషి చేస్తున్న సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ పర్యావరణ సంరక్షణ గతి విధి ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ అనే పి ఎస్ ఆర్ బి ఏ ఎల్ సంస్థ వారు పర్యావరణ అవగాహనపై ఏప్రిల్ 22 2025 ప్రపంచ ధరిత్రీ దినోత్సవం రోజు సోల్ అండ్ ఎన్విరాన్మెంట్ పై జరిగిన జాతీయస్థాయి వెబ్ సెమినార్లో 8 మంది ప్రొఫెసర్ మరియు ఐఏఎస్ ఆఫీసర్ పాల్గొన్న వేబి సెమినార్లో 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ పర్యావరణం పై ప్రసంగించడం జరిగినది అందుకుగాను పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పర్యావరణ ప్రేమికుడు హనుమకొండ డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ వై వి గణేష్ చేతుల మీదుగా తేదీ 12 మే 2025 రోజు హనుమకొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరిగినది ఈ సందర్భంగా ఆకుతోట శాంతారామ్ కర్ణ ని డిఆర్ఓ అభినందిస్తూ ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక వాతావరణ సమస్యలకు పరిష్కారం పర్యావరణాన్ని కాపాడుకోవడమేనని అందుకు మీరు చేస్తున్న కృషికి ఈ పర్యావరణ అవార్డు దర్పణం అని పేర్కొన్నారు ఆకుతోటశాంతరాం కర్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు నాటడం సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాల తయారీ ఇతర కార్యక్రమాల ద్వారా చేస్తున్న కృషికి వ్యక్తిగతంగా సుమారు 50 అవార్డులు వచ్చినవని ఈ అవార్డు మరింత స్ఫూర్తిదాయకంగా పర్యావరణ కార్యక్రమాలను నిర్వహణకు తోడ్పడుతుందని మా సుజాత విద్యా నికేతన్ పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు గాను పాఠశాలకు సుమారు 60 వేల అవార్డులు/ బహుమతులు రావడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఇద్దరు గవర్నర్లు ఐదుగురు కేంద్ర మంత్రులు ఒక్క ముఖ్యమంత్రులు రాష్ట్ర మంత్రులు అధికారులు స్వచ్ఛంద సంస్థల నుండి అవార్డులు స్వీకరించినామని తెలిపినారు ఇకముందు కూడా పర్యావరణ పరిరక్షణకు మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తామని తెలిపినారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకుతోట శాంతారామ్ కర్ణ ని సత్కరించడం జరిగినది.

## రామగుండం నియోజకవర్గం లో అభివృద్ధి పనులకై రూ.3 కోట్లు కేటాయింపు....

### -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) :రామగుండం:మే 12. సోమవారం హైదరాబాద్లోని సచివాలయంలో రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి, రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ఆ పనులకై దాదాపుగా 3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీనీ, దాని అనుబంధ గల జిజిహెచ్ ఆసుపత్రినీ కలుపుతూ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి సిమ్స్ కాలేజీ ముందర అందమైన ముఖద్వారాన్ని నిర్మించుటకై దాదాపుగా రూ.3 కోట్ల రూపాయలు అవసరమవగా, సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ఆ పనుల



గురించి తెలుపగా, వెంటనే సానుకూలంగా స్పందించి, డబ్బులు కేటాయించినందుకు వారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగిందని, అనంతరం రోడ్లు, భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి పనుల గురించి తెలియజేయడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే వెంట రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సి విభాగం అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్, తదితరులున్నారు.

## టైరోడ్ నుండి మూడుమాల్ కృష్ణా నది నుండి అక్రమంగా ఇసుక తరలింపు

**రాత్రి సమయాలలో ట్రాక్టర్ మరియు టిప్పర్ల ద్వారా హైదరాబాద్ కర్ణాటక కు తరలుతున్న ఇసుక.**

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు, పోలీస్ శాఖ.**

**బీఎస్పి, జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) :కృష్ణానదిలో అక్రమ మార్గాల ద్వారా టైర్ రోడ్డు నుండి ఇసుకను తరలిస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేడనీ బీఎస్పీ జిల్లా నాయకులు వాకిటి ఆంజనేయులు ఆరోపించారు.రాత్రి సమయాలలో ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం వాహనాల నెంబర్ ప్లేట్స్ లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ తంతు అధికార యంత్రాంగానికి తెలియనిదేమీ కాదు. రెవెన్యూ శాఖ నుండి మొదలుకొని పోలీస్ శాఖ దాకా మామూళ్ల మత్తులో తూగుతున్న పరిస్థితి కనబడుతున్నది. లేకపోతే యథేచ్ఛగా రాత్రి సమయాలలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ టిప్పర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నప్పటికీ కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ మరియు టిప్పర్లను వాహన యజమానులపై అక్రమ ఇసుక తరలింపు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## స్మశాన వాటికలు ఏర్పాటు చేయండి



శింగనమల నియో జకవర్గం ( జనం రిపోర్టర్ ) : గార్లదిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రభుత్వ అధికారుల నిర్వహించారు. ఇందులో భాగంగా జై భీమ్ వ్యవస్థాపకులు రామాంజనేయులు మరియు రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేసు మండల వ్యాప్తంగా సర్వజన స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి మరియు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. వాటితో పాటు గార్లదిన్నె మండలం హెడ్ క్వార్టర్ లో బడుగు, బలహీన పేద ప్రజలకు ఫంక్షన్ హాల్ ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో ఏర్పాటు చేయాలని కోరారు. ముంటిమడుగు గ్రామం నందు దాదాపు 300 ఎస్సీ కుటుంబాలకు సంబంధించిన స్మశాన వాటికను కబ్జాదారుల చేతుల్లో కనుమరుగైపోతుందని, సమగ్ర విచారణ జరిపి కబ్జా చేసిన స్మశాన వాటికను హద్దులు ఏర్పాటు చేసి స్మశానం వాటికకు పోవు దారి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని, తహసిల్దార్ ఈరమ్మని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు నియోజవర్గ ఇన్చార్జ్ కణంపల్లి ఓబుళపతి, బెంగళూరు రమేష్, విహెచ్ పి యస్ కళా మండలి జిల్లా అధ్యక్షులు కొప్పలకొండ పుల్లన్న, డబ్బు కళాకారులు ముకుందాపురం నాగరాజు, ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ కల్లూరు హనుమంతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 77కోట్ల ప్రోత్సకాల విడుదల పత్రిక ప్రకటనాలకు మాత్రమే పరిమితం చేసిన కూటమి ప్రభుత్వం??




గుంటూరు ( జనం రిపోర్టర్ ) :ఇంతవరకు జీతాలు విడుదల చేయలేదు,ఇన్సెంటివ్ లు అందలేదు..ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ గా పనిచేస్తున్న సిహెచ్వోలు నిరవధిక సమ్మె 15 రోజుకి చేరింది ఇందులో భాగంగా పెండింగ్ ఇన్సెంటువులను విడుదల చేశామని జీవో ఇచ్చారు కానీ అవి మా అకౌంట్లో క్రెడిట్ అవ్వలేదు. గత నెల శాలరీస్ ఆపేశారు.. తక్షణమే మా సాలరీస్ ను విడుదల చేయాలని ఏపీఎంసీఏ ప్రెసిడెంట్ టి. ప్రవళిక,తెలిపారు ఈ సందర్భంగా జ జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు మాట్లాడుతూ ౨ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కోవిడ్ సమయంలో . మీరు చేసిన సేవలు మర్చిపోలేనివి అని తెలిపారు వైస్ ప్రెసిడెంట్ జీ.వనజ, ట్రెజరర్ సంధ్య, జిల్లా నాయకులు జోష్న, సిహెచ్ఓ ప్రవళిక డిమాండ్ చేశారు. అంతేకాకుండా 23% హైక్ వెంటనే అమలు చేయాలని ఈపీఎఫ్ పునరుద్ధరించాలని .నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని .ఎక్రేషియా ప్రకటించాలని.హెచ్ఆర్ పాలసీ మాతృత్వ సెలవులు, అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు

## తమ స్థలంలో వేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించాలని వినతి



మొగల్తూరు మే 12 జనం రిపోర్టర్: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో తమ స్థలంలో వేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ను తొలగించాలని కోరుతూ గ్రామానికి చెందిన కందుల అనీష్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొగల్తూరు ఎమ్మార్వో కె రాజకిషోర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. తమ సమీప రైతు కందుల వెంకటేశ్వర్లు తన ఆక్వా చెరువు కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తన స్థలంలో వేశాడని ఆరోపించారు. సంబంధిత అధికారులు కల్పించుకొని తన స్థలంలో అక్రమంగా వేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని బాధిత రైతు కందుల అనీష్ కోరారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కల్పించుకొని తనకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనం గా బుద్ధ పూర్ణిమ ,జయంతి కార్యక్రమం





సింగనమల ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వ వైద్యశాల లోఅంబేద్కర్ యువజన సంఘం మరియు ఆర్ కే యూత్ ఆద్వర్యం లో సభ్యులు,డాక్టర్ బత్తుల సురేష్ బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకొని బ్రెడ్స్,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దొడ్డ చందు, ఆర్ కే యూత్ రిపోర్టర్ వంకాయల పాటి రవికుమార్, పెట్ల రఘు ,అడవి రాముడు ,హాస్పిటల్ సిబ్బంది స్టాఫ్ నర్సు శకుంతల ,ఎండురి మార్క్,ఎలిశమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భం గా సభ్యులు మాట్లాడుతూ దేశం లో అసమానతలు మొట్ట మొదట గా వ్యతిరేకించిన బుద్ధుడు శాంతి తో,సత్ప్రవర్తన తో మనుషులు అందరూ జీవించాలి అని బోధించాడుఆయన బోధనలు అందరూ అనుసరణీయం అని ప్రసంగించారు.విజయ కుమార్ పాదం మాట్లాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాకు మొదటి గురువు గా బుద్ధుడి నీ పేర్కొనటమే కాకుండా ఆయన బోధనలు తో ప్రభావితమై బౌద్ధం స్వీకరించటం జరిగింది అని తెలిపారు

## నర్సుల వృత్తి ఎంతో పవిత్రమైనది బాధ్యత కలిగినది



రేపల్లె మరేపల్లె పట్టణం, రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిడెంట్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ నర్సుల సేవలను వెలకట్టలేమన్నారు ఎంతో బాధ్యతగా రోగులను బాగు చేయడంలో వారు సేవలు చేయడంలో బాధ్యతాయుతంగా పనిచేస్తారని కొనియాడారు ఈ వృత్తులు చేరిన నర్సులను ప్రతి ఒక్కరూ సిస్టర్ గా భావించి పవిత్ర భావంతో చూస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవన్ డాక్టర్ రత్నరాజు డాక్టర్ ఆరతి భూషణ్ డాక్టర్ శివన్నారాయణ డాక్టర్ చైతన్య తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారు. కావున తెలియజేయడమైనది...

# జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటం

## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

## సిపిఐ జిల్లా మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

## మహాసభలకు హాజరు కానున్నా చాడ, తక్కళ్లపల్లి




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) :హసన్ పర్తి : జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, హసన్ పర్తి మండల కేంద్రంలో ఈ నెల 26, 27 తేదీల్లో జరిగే సిపిఐ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభల వాల్ పోస్టర్లను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి లను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని,విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును




పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాల పునర్విభజన చేసిన తర్వాత ఏర్పడ్డ హనుమకొండ జిల్లా పట్టణ ప్రాంత జిల్లాగా విలసిల్లుతొందని, గ్రామీణ ప్రాంతం ఉన్నప్పటికీ పట్టణ జనాభానే అధికంగా ఉందని, హైద్రాబాద్ తర్వాత పెద్ద నగరంగా ఉందని, పారిశ్రామికంగా పాలకులు అనేక వాగ్దానాలు చేసినా అమలుకు నోచుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నిరుద్యోగం బాగా పెరుగుతున్నదని, అటు వ్యవసాయకంగా, ఇటూ పారిశ్రామికంగా జిల్లా ప్రజల అవసరాల్ని దృష్టియుందుంచుకొని పాలకులు పరిపాలన చేయట్లేదని అన్నారు. జిల్లాలోని రైతాంగానికి సాగునీరందించే ఎస్.ఆర్.ఎస్.పి మరియు దేవాదుల కాలువ సమస్యలపై ఈ మధ్యకాలంలో సిపిఐ పోరాటం చేసిన ఫలితంగా రెండవ పంటకు కూడా నీళ్ళు ఇవ్వటానికి అధికార యంత్రాంగం ముందుకు వచ్చిందని తెలిపారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం జరిగిన పోరాటంలో సిపిఐ పార్టీదే ఉమ్మడి జిల్లాలో అగ్రగామి పాత్రని, గ్రామాల్లో ఉపాధి హామీ, పట్టణల్లో మున్సిపల్ వర్కర్స్, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై, నిలువనీడలేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం గుడిసెల పోరాటాలు నడిపింది సిపిఐ అని, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ నెల 26, 27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా 2వ మహాసభలు జరగబోతున్నాయని, జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలపై చర్చిచెందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, ఈ మహాసభల్లో మొదటి రోజు మే 26న ప్రజా ప్రదర్శన - బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సిపిఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, నేదునూరి రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, మాలోత్ శంకర్, కొట్టే వెంకటేష్, దామెర సుదర్శన్, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు వస్కుల భరత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా పోలీస్ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు - పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమం నకు విచ్చేసిన ప్రజల వద్ద ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలకు చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చిన ఎస్పీ ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు.జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ మరియు ఇతర పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సీసీఎస్ డిఎస్పీ శివాజీ రాజు వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి ఫిర్యాదులు స్వీకరించారు.లి పోలీస్ సిబ్బంది కి వచ్చిన ఫిర్యాదుదారులకు వారి ఫిర్యాదులను రాయడంలో సహకరించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్)రమణమూర్తి అదనపు ఎస్పీ(ఏఆర్) హనుమంతు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి శివాజీ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు వారి వద్ద ఉన్న 32,230 రూపాయలను సీజ్



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పేకాట వస్తావా రాళ్లపై దాడుల్లో భాగంగా సోమవారంసాయంత్రము 5 గంటల సమయములో రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ ఎ మల్లిఖార్జునరావు రాబడిన సమాచారము మేరకు, రేపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు ఉత్తర్వుల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ మరియు వారి సిబ్బంది రేపల్లె పట్టణము లోని రాధాకృష్ణ లాడ్జి పేకాట ఆడుచున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 36230/- రుపాయలు స్వాదీనపరచుకుని వారిపై మరియు లాడ్జి నిర్వాహకుడు పై కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లికార్జున రావు తెలియజేశారు

# ఓణీల ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన వైకాపా ఇంచార్జ్ ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలో ని కొంకల్లు గ్రామం విశాలాంధ్ర రిపోర్టర్ శివన్న కుమార్తె ఓణీల ఫంక్షన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వారికి పాత్రికేయుడు శివన్న శాలువతో వారికి సత్కరించారు ఈ కార్యక్రమంలో వైకాపా ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప ,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, మందలపల్లి సర్పంచ్ అశ్వత్, వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు,లింగరాజు రంగధామప్ప, రవికుమార్, హనుమంతరాయప్ప, తిమ్మన తదితరులు పాల్గొన్నారు

# పరిగి మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ .!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పరిగి మే 12( జనం రిపోర్టర్)పరిగి కేంద్రంలో రూ. 27 కోట్ల టీవీవీపీ నిధులతో 30 పడకల నుంచి స్థాయి పెంచుతూ 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# నగర పాలక సంస్థ, గుంటూరు నగరంలో ప్రతి ప్రాంతానికి సమగ్రంగా త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక దృష్టి



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నగరంలో ప్రతి ప్రాంతానికి సమగ్రంగా త్రాగునీటిని అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అమృత్ 2.0లో భాగంగా సమగ్ర త్రాగునీటి పథకం అమలుకు రూపొందించిన డిపిఆర్ పై సలహాలు, సూచనలు కోసం నగరంలోని స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులతో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ నిర్వహించిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో 2014 నుండి 24/7 త్రాగునీరు అందిస్తామని జిఎంసి ప్రకటిస్తున్నా ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఇప్పటకీ పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తుతుందని, రానున్న కాలంలో ప్రతి ప్రాంతానికి నీటిని పుష్కలంగా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. గోరంట్ల కొండ మీద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనుల పురోగతిపై కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి వారం పురోగతిపై నివేదిక అడిగారన్నారు. కనుక జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన గోరంట్ల ప్రాజెక్ట్ పూర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నగరంలోని రిజర్వాయర్లను ప్రతి నెల నిర్దేశిత సమయానికి తప్పనిసరిగా శుభ్రం చేయించాలని, అవసరమైన ప్రాంతాల్లో ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కమిషనర్ గారు మాట్లాడుతూ అమృత్ 2.0ని రానున్న 30 ఏళ్ల వరకు ప్రజలకు త్రాగునీటి అవసరాలను అంచనా వేసి అమృత్, యుఐడిఎఫ్ నిధుల ద్వారా షుమారు రూ.540 కోట్ల అంచనాలతో డిపిఆర్ రూపొందించామని, పనులను 2 ఏళ్ల కాల పరిమితితో పూర్తీ చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ లు పూర్తయితే నగర ప్రజలకు త్రాగునీటి సమస్య ఎక్కడా తలెత్తే అవకాశం ఉండదన్నారు. డిపిఆర్ పై ప్రజా ప్రతినిధులు, స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్లు అందించే సూచనలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. తొలుత సిఆర్డీఏ మాజీ సిఈ ఆంజనేయులు పిపిటి ద్వారా డిపిఆర్ ని వివరించారు. అనంతరం కార్పొరేటర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారు.సమావేశంలో ఎంఎల్సీ చంద్రగిరి ఏసురత్నం, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ డి.శ్రీనివాస్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, రేట్ పెయర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా వైద్యం, ప్రజా ఆరోగ్య శాఖ మీద వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష. జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జరిగిన సమీక్ష సమావేశం లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఎంఎల్ఏ లు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ, గుంటూరు డయల్ యువర్ కమిషనర్



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీల్లోని ఫిర్యాదులకు సంబంధించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అన్నారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావులు, విభాగాధిపతులు కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్లు తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి 17 ఫిర్యాదులు అందుకొని, మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం నగరపాలక సంస్థ బర్త్ అండ్ డెత్ విభాగం వద్ద పిజిఆర్ఎస్ ద్వారా 37 ఫిర్యాదులు అందుకొని మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం 17, ఇంజినీరింగ్ విభాగం 12, రెవెన్యూ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 1, ఉపా సెల్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ఆర్జీలను విభాగాల వారిగా విబజించి, సంబంధిత విభాగాదిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, బయాలజిస్ట్ రామారావు, మేనేజర్ బాలాజీ బాష, విభాగాల సూపరింటెండెంట్లు, ఎస్ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శంకరయ్య ప్రమాణ స్వీకారం.. చైర్మన్ తో పాటు ఏడుగురు డైరెక్టర్ల నియామకం..

నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి

ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ డైరెక్టర్లతో దేవాదాయ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ, ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ లు సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు.ఆలయ కమిటీ చైర్మన్ గా పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చోల్లేటి శంకరయ్యను డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి ప్రతిపాదించగా మిగతా డైరెక్టర్లు బలపరిచారు.డైరెక్టర్లుగా అర్చకులు శేషం నరసింహచార్యులు,పూల లచ్చిరెడ్డి,గందె రాజయ్య,జీల సంపత్ యాదవ్,ఎనగందుల శారద,దుబాల శ్రీనివాస్,బూర వీరేశంలు నియామకమయ్యారు. ఉత్సవ కమిటీగా గతంలో నియామకమైన ఈ కమిటీలో కొత్తగా జీల సంపత్ యాదవ్ కు డైరెక్టర్ గా అవకాశం కల్పించారు. తోటపల్లికి చెందిన బంక గట్టుమల్లు యాదవ్ స్థానంలో సంపత్ యాదవ్ కు అవకాశం కల్పించారు.ఈ కమిటీ సంవత్సరం పాటు అమలులో ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు.ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆలయ కమిటీకి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలయాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వారికి సూచించారు.తాత్కాలిక కమిటీ నుండి పూర్తిస్థాయి కమిటీకి అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయడం,ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం, ఆలయానికి భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవడం తమ లక్ష్యంగా పనిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బూట్ల కవిత,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,చిట్టుమల్ల రవీందర్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఓరుగంటి భారతీదేవి,కాటం సంపత్ రెడ్డి,మహమ్మద్ కుదుపుద్దిన్,ఎనగందుల లక్ష్మణ్,వంగర మల్లేశం,పోటు మల్లారెడ్డి,బోయిని వేణుగోపాల్,నరసింహారెడ్డి,పోలు శ్రీనివాస్,కక్కెర్ల వెంకటేశం,గంధం నరసయ్య, జీల చంద్రమౌళి ,ఎనగందుల శివకుమార్,ఆవుల నారాయణ,కొమ్ము సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో 30 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 30 కోట్ల తో ఆస్పత్రిని ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్థానిక నేతలు అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు....

# వరిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి... దఫేదారు చిన్నప్ప యాదవ్



శింగనమల నియోజకవర్గం ( జనం రిపోర్టర్ ) : రైతుభరోసాకేంద్రాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సీపీఐ రైతు సంఘం అధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనను చేపట్టారు. అనంతరం శింగనమల తహశీల్దార్ కీ వినతిపత్రం అందజేసారు. శింగనమల చెరువు ఆయకట్టు కింద దాదాపుగా 2000 ఎకరాల్లో వరి కోతల ప్రారంభమైనాయని వాటితో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా వరి కోతలు తోపాటు రబీ పంటలు ప్రారంభమయినాయని కానీ గిట్టుబాటు ధర రైతులకు లభించడం లేదని తెలిపారు. ఈరోజు సింగనమల చెరువు అయుకట్టుకింద 82 కేజీల బస్తా ధర 1400 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులు చాలా నష్టపోతున్నారన్నారు. ఈరోజు డీఏపీ బస్తా ధర 1500 పైగాఉందని, శ్రమించి కష్టపడి పంట పండిస్తే కనీసం రైతుకు మద్దతుధర కూడా అందడం లేదంటే రైతులపై ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఒకసారి ఆలోచన చేయాలని ఏపీ రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ తెలిపారు. పండించిన పంటలకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రభుత్వాలు మాటలగారడీ తప్ప ఆచరణలో ఎక్కడ కూడా అమలు కాలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అందుకే డిమాండ్ చేస్తున్నాం వరి బస్తా ధర రనే ఆర్ యన్ ఆర్ నైస్ లు తోపాటు అన్ని రకాల రబీధాన్యం 82 కేజీల బస్తా కనీసం 2000 రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రబీలో పండిన పంటలన్నీ రైతులు గిట్టుబాటు ధరలతో ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రబీలో బోరుబావులు ఎండిపోయి పండ్లతోట రైతులు ఇబ్బందులు పడుతున్నారని సత్వరమే ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా పండ్ల మొక్కలకు నీరందించి బ్రతికించాలని, చేనేత కార్మికులకు గత ప్రభుత్వంలో 26000 ఇస్తున్న దానికి రెట్టింపుగా సంవత్సరానికి 36 వేలు ఇస్తామన్న ప్రభుత్వ హామీను కూడా అమలు చేసి చేనేత కార్మికులందరికీ ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పి మధు, తరిమెల చికెన్ భాషా, వెంకటరెడ్డి, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మునుస్వామి, బండి వెంకట్రాముడు, రూప్లా నాయక్, జయరాం నాయక్ రవిరెడ్డి, మధురెడ్డి, మసూద్ వలి, రామాంజనేయులు, రామకృష్ణ విజయ్ ,వేణు,తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టిపిసి లో ఘనంగా జరుపుకున్న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం.....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఎన్టిపిసి రామగుండం, తెలంగాణలో మే 12న. ధన్వంతారి ఆసుపత్రిలో ఘణంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత, ఎడ్ (ఆర్ అండ్ టి), ఈ కార్యక్రమాన్ని ప్రధాన అతిథిగా ,శ్రీమతి రాఖి సమంత, డిఎంఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, వైద్యులు రోజుకు రెండు లేదా రెండుసార్లు వస్తారు కాని నర్సులు మాత్రం ఎల్లవేళలా రోగులకు అందు బాటులో ఉంటూ, వాల్లు వీళు ౣ అనే తేడా లేకుండా రోగులకు సేవ చేస్తూనే ఉంటారు వారి యొక్క సేవ వెల కట్ట లేనిది అని అన్నారు. నర్సులందరినీ ప్రముఖులు వారి సేవలు కొనియాడుతూ శాలువ సత్కరించారు. ఈ కార్యక్రమం లో అన్ని విభాగాల జి ఎం లు, డిఎంఎస్ యొక్క సీనియర్ సభ్యులు,అధికారులు, సిఎంఓ , ఆసుపత్రి సిబ్బంది, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, పరిపాలనా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోమిన్ పెట్ ( జనం రిపోర్టర్ ) : మోమిన్ పేట 1999 - 2000 పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (25 సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ) సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల అనంతరం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరికీ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించి , పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో మా ముందుకు రావడం, మమ్మల్ని సన్మానించడం శుభ పరిణామం అన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులు చూపిన దారిలో పయనించి తాము ఒక స్థాయికి ఎదగమని, అది మా గురువుల పుణ్యమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారన్ రెడ్డి, వెంకటయ్య, బక్కయ్య, మనోహర్, రిజ్వానా బేగం, జనార్ధన్, రుక్మయ్య రమేష్ రెడ్డి, చంద్రశేఖర రావు, మల్లేశం, ,, పూర్వపు విద్యార్థులు డి వెంకన్న, రవి, శ్రీనివాస్, ప్రభయ్య, శ్రీకాంత్, నాగయ్య, శివకుమార్, ప్రశాంత్, దేవకుమార్, కాంతారావు, శేఖర్, లింగం, ఆనంద్, పసియుద్దిన్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా 'ఊయల '

శిశువును అప్పగించాలనుకునేవారు

9490881098 నెంబర్ కు సమాచారం అందించండి కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు.అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు.ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశు వులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివరించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు.త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు...

ఇక నుంచి మంగళవారం, శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ....

## పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన కార్యక్రమం లో-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై, అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహనాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, డ్రైయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు. వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా డ్రైయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుండా చూసుకోవాలని అన్నారు.పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పోడి చెత్త సేకరించడం జరుగుతుందని, మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని, ప్రజలు దీనిని గమనించి వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డ్ అధికారులు వారి పరిధిలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సిపాలిటీ సహకరిస్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు. క వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని , రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## జనం న్యూస్ కథనానికి స్పందన

# రేషన్ బియ్యం కొరతపై స్పందించిన సి ఎస్ డి టి


జనం



శింగనమల జనం న్యూస్: నార్పల మండల కేంద్ర పరిధిలోని నడిమిదొడ్డి గ్రామపంచాయతీలో రేషన్ బియ్యం పంపిణీ పై శుక్రవారం నాడు ప్రచురితమైన ఇష్టానుసారంగా రేషన్ పంపిణీ అన్న కథనానికి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ ( సి ఎస్ డి టి ) స్పందించారు. మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నడిమి దొడ్డి గ్రామ ప్రజలు గత ఎనిమిది నెలలుగా రేషన్ బియ్యం తీసుకోలేదని నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన డీఎస్ఓ మరియు సివిస్డిటి ఆదివారం నడిమిదొడ్డి గ్రామంలోని రేషన్ షాపు వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా లబ్ధిదారులతో రేషన్ సమస్యలను తెలుసుకున్నామని, ఇకనుంచి గ్రామ ప్రజలకు ప్రతి నెల రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ రేషన్ బియ్యం స్టాకు బఫర్ లో ఉండటం వల్లనే లబ్ధిదారులకు రేషన్ పంపిణీ సరిగా అందలేదని ఇప్పుడు ఆ సమస్యను పరిష్కరింప చేశామని సీఎస్డిటి చంద్రకళ తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి.... -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ కు చెందిన రాజమణి చందపల్లి శివారులో గల సర్వే నెంబర్ 645 లో 100 చదరపు గజాల భూమి ప్రభుత్వం తమకు కేటాయించిందని, అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు తమకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని



కోరుతూ, దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన రాజు సర్వే నెంబర్ 113ఏ/1 లో ఉన్న ఎకరం 3 గుంటల భూమి తన తండ్రి పేరు మీద ఉందని, తెల్ల కాగితాలపై సంతకం తీసుకొని తన తండ్రి భూమి అక్రమంగా పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు...

## పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.వేణు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కాల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# మా భూమలు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు.



మొగల్తూరు, మే12 జనం రిపోర్టర్: తమ పూర్వీకులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూములను సరిహద్దుదారులు కబ్జా చేస్తూ న్నారని పేరుపాలెం గ్రామానికి చెందిన సత్తినేని సుబ్బారావు, శ్రీనివాస్ లు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి సత్తినేని నర్సింహస్వామి గ్రామంలోని ఆర్ఎస్ నంబర్ 228/2లో య.0.31.5 సెంట్లు భూమిని 1965లో నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారని సదరు భూమి తాము వారసులమన్నారు. ఈభూమికి తూర్పు వైపు సరిహద్దుదారుడైన సత్తినేని నాగ విష్ణు ఆక్రమించుకుని ఇల్లు, ప్రహరీ గోడ నిర్మిస్తున్నారన్నారు. తమకు చెందిన మరో స్థలాలు కబ్జాకు గురవుతన్నాయని తమ భూములకు చెందిన దస్త్రాలను పరిశీలించి భూ కబ్జా జరగకుండా తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు...

## రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. అర్హులకు యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత అధికారులతో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారుల గతంలో ఏదైనా ఎన్.పి.ఏ ఉందా, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి, అర్హులైన జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మే 14 వరకు ఎంపిడిఓలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి కి సమర్పించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిఆర్డిఓ అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆమోదంతో తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని



అన్నారు. రాజీవ్ యువ వికాసం తుది జాబితా ప్రకారం లబ్ధిదారుని పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, జూన్ 1 లోపల యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలువ మరమ్మత్తు పనులు చేపట్టాలి.

మొగల్తూరు, మే12 జనం రిపోర్టర్: డెల్టా తీర ప్రాంతమైన మొగల్తూరు మండలంలో ప్రధాన కాలువలు, మురుగునీటి పారుదల కాలువలను తక్షణమే మరమ్మత్తులు చేపట్టి, కాలువ గట్లు ఆక్రమణలు తొలగించాలని రామన్నపాలెం అడవిపర్ర రైతులు కోరుతున్నారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదలశాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేసినట్టు రామన్న పాలెం సర్పంచ్ బందెల ఎలీషా. ఉప సర్పంచ్ మేకల పరశు రాం, రైతులు పులపర్తి సత్తిపండు, యాతం పాం దురంగారావు, చంటి, ఆరేటి రాజా, దూసనపూడి దొరబాబు, యాళ్ళ నర్సింహరావు, పులపర్తి శివలు సోమవారం వారు మొగల్తూరులోలో విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు ప్రధాన కాలువ రుస్తుంబాదా నుండి మొగల్తూరు లాకు వరకూ ఆక్రమణలు, పూడికతో ఉండటంతో కాలువ నీరు శివారుకు రావడం లేదన్నారు. మొగల్తూరు లాకు మరమ్మత్తులు చేపట్టాలని, ధర్భరేవు డ్రెయిన్ ముత్యాలపల్లి వరకూ ప్రక్షాళన చేసి కొత్తకాయలతిప్ప వద్ద డ్రెయిన్పై రెగ్యులేటర్ నిర్మించాలని కోరుతూ సాగుకు పడుతున్న ఇబ్బందులను తెలియచేస్తూ మంత్రికి ఫిర్యా దు చేశామన్నారు. కాలువ వదిలేలోపు మొగల్తూరు లాకు వరకూ ప్రధాన కాలువను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నాలుగు లేబర్ కోడుల రద్దుకై

## మే 20న. జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.....

# సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 12. వేతనాల పెరుగుదలకై, కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడుల కు వ్యతిరేకంగా మే 20న. జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జీవన్ డివిజన్ పరిధిలోని 2. ఇంక్లైన్ గని వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ గేట్ మీటింగ్లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఎస్ రవీందర్, టీఎస్ యుఎస్ నాయకులు ఫయాజ్ బేగ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ .. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4లేబర్ కోడ్ లను




రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ, 2025 మే 20న. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సింగరేణిలో కొత్త భూగర్భ జనులు ఏర్పాటు చేయాలని సింగరేణి బ్లాకులను ప్రైవేటు పరం చేయకుండా, సింగరేణి నిర్వహించాలని బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో కోలిండియా ఒప్పందాలు కార్మిక చట్టాలు, చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కోల్ ఇండియా కాంట్రాక్టు కార్మికుడికి రోజుకు 1250/- రూపాయలు చెల్లిస్తుంటే సింగరేణిలో 526/- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని, కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మే 20న. దేశవ్యాప్త సమ్మెలో సింగరేణిలో పనిచేస్తున్న పర్మనెంట్ , కాంటాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా జరిగిన గేట్ మీటింగ్లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ నుండి కొమరయ్య, శ్రీధర్ రాజేష్, ఐఎఫ్టీ యు నుండి ఈ నరేష్ , ఈదునూరి రామకృష్ణ , ఐ రాజేశం , ప్రసాద్ , ఎం కొమరయ్య, ఎడ్ల రవికుమార్, టీఎస్యు ఎస్ ఫయాజ్ బేక్, టీఎన్టీయు సి నుండి రాజబాబు.తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలకు ప్రభుత్వ దవాఖాన లో ఆరోగ్య పరీక్షలు.....

## ప్రభుత్వ దావకానలో ప్రసవం సురక్షితం డాక్టర్ ఉదయ్ కిరణ్....



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:మే 12. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోడాక్టర్ ఉదయ్ కిరణ్ ఆద్వర్యంలో గర్భిణిలకు రక్తపరీక్ష, బీపీ ,బరువులుచూసి, ఆరోగ్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్బంగా డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతు.. గర్భిణిలు ప్రసవం సమయంలో వారు తీసుకునే జాగ్రతలకోసం వివరిస్తూ, గర్భిణిలు ప్రతి రోజు ఉదయం నడవటం, ప్రతి రోజు ఎవిదమైన ఆహారం తీసుకోవాలి, మందులను ప్రతి రోజు ఏవిదంగా వాడలో తెలుపుతూ, పద్దతులను పాటించినప్పుడే పుట్టబోయే బిడ్డ సురక్షితం జన్మిస్తారని, ప్రతి గర్బిణి కూడా ప్రభుత్వ దవాఖాన లో ప్రథమచికిచ్చాచేసుకోవాలని,ప్రభుత్వ దవాఖాన ముద్దు, ప్రైవేట్ దవాఖాన వద్దు అనే నినాదం తో ప్రతి ఒక్కర్ ముందుకు సగాలని డాక్టర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్, హెల్త్ సూపర్వైజర్ డాక్టర్ సురేష్ బాబు, పిహెచ్ఎన్ఓ .పుష్పలత ,హెచ్ ఈ ఓ. సమ్మయ్య ,తిరుపతి,ఎ ఎన్ ఏం లు అన్నపూర్ణ,నాజీమా,సరోజ, లలిత ,ఆశవర్కర్లు ,గర్భిణిలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

## బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : ఈటెల రాజేందర్ పై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజు సోమవారం తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఆత్మకూరు పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జగ్గారెడ్డి వ్యాఖ్యలు అగ్రకుల అహంకారానికి అద్దం పడుతున్నాయని అన్నారు. బీసీ అయినా ఇంటెల్ రాజేందర్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని గతంలో కేసీఆర్, కేటీఆర్ ఇంతకన్నా ఎక్కువ మాట్లాడాలని అప్పుడు నోరు ఎందుకు మూతపడినది ప్రశ్నించారు. ఈటల రాజేందర్ ను నడిరోడ్డుపై బట్టలూడదీస్తావా ముందు ముదిరాజులు కలుసుకుంటే నీ బట్టలు వాడి రోడ్డుపై విప్పదీస్తామని హెచ్చరించారు. ఈటెల జోలికి వస్తే ముదిరాజుల పవర్ ఏంటో జగ్గారెడ్డికి చూపిస్తారని హెచ్చరించారు. జగ్గారెడ్డి రౌడీయిజం బీసీల దగ్గర చెల్లదని అది గుర్తుంచుకోవాలన్నారు జగ్గారెడ్డి రౌడీయిజం చేస్తే బీసీలంతా చూస్తూ ఊరుకోరని ఆయనకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా ఈటెలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఆయనకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా బీసీలు, ముదిరాజులు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రేపల్లె పట్టణము లోని 25 వ వార్డ్ నందు నివాసము ఉంటున్న షేక్ షబానా

(జనం రిపోర్టర్) : జమీర్, 21 సంవత్సరములు, /ముస్లిం అను ఆమెకు తన భర్త తో 2019 వ సంవత్సములో వివాహము జరిగినట్లు, వారికి ఇద్దరు అడ పిల్లలు సంతానము. ది 10.05.2025 వ తేదీ రాత్రి సమయములో షబానా తన పిల్లలను వదిలి వెళ్లిపోయినాడని, వెతికినా కనిపించ లేదు అని ఈ రోజు షబానా అత్త గారు అయిన షేక్ గౌస్య ఇచ్చిన రిపోర్ట్ మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ మల్లిఖార్జునరావు గారి అదేసముల మేరకు రాజశేఖర్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి / శంకర్‌పల్లి (జనం రిపోర్టర్) : శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి వార్డులో గల పురాతన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజనమండలి సభ్యులు ఆలయ ఆవరణలో భజనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ వ్యాపారస్తుడు హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## తాండూరు జిల్లా ఆస్పత్రి సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామెదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: తాండూర్ మే 12 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లాలో పర్యటించిన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంత్రి గారితో మాట్లాడుతూ... బషీరాబాద్ మండల కేంద్రములో ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అఫ్ గ్రేడ్ అవ్వడం అక్కడ ఉన్న పి హెచ్ సి సెంటర్ ను బషీరాబాద్ మండలంలోని నవల్గా గ్రామంలో లేదా ఇతర గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే.తాండూరు జిల్లా ఆస్పత్రికి ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుండటంతో ప్రజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రెండు నూతన అంబులెన్స్ లు మంజూరు చేయాలని.అదే విధంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోనే పెద్ద హాస్పిటల్ అయిన తాండూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసీయూ ఏర్పాటు చేయడం తో పాటు అదనంగా నాలుగు డయాలసిస్ బెడ్స్ తో పాటు హాస్పిటల్ కు ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్ళిన ఎమ్మెల్యే. పెద్దేముల్ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆరోగ్య శాఖ మంత్రి దామెదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిఈ సందర్భంగా మంత్రి గారు స్పందిస్తూ ఐసీయూ , అదనపు డయాలసిస్ బెడ్స్ తక్షణమే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని సంబంధిత హెల్త్ సెక్రటరీ అజయ్ కుమార్ ని ఆదేశిస్తూ,త్వరలోనే అన్ని సమస్యలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చిన మంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

## ఈ రోజు సాయంత్రం 50 వ వార్డ్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సనపల



(జనం రిపోర్టర్):వర ప్రసాద్ బి టెక్ టిడిపి పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి ...ఆధ్వర్యంలో..టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. పల్లా.శ్రీనివాస రావు గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా కేక్ కటింగ్ చేసి నిర్వహించారు... ఈ సందర్భంగా వర ప్రసాద్ బి టెక్ మాంట్లాడుతూ...పల్లా.శ్రీను గారు విశాఖ గాజువాక..ఎమ్మెల్యే గా రాష్ట్రం లోనే అత్యధిక మెజారిటీతో గెలుపు సాధించిన బీ సీ కులానికి చెందిన గొప్ప సమర్థ వతమైన నాయకుడు అని కొనియాడారు...ముఖ్యమంత్రి చంద్ర బాబు గారి దిశా నిర్దేశం లో శ్రీను గారి అధ్యక్షతన భవిష్యత్తులో టిడిపి పార్టీ మరిన్ని విజయాలు సాధించి ..ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథాన నడిపిస్తారు అని వర ప్రసాద్ శుభాకాంక్షలు తెలియ జేశారు...ఈ కార్యక్రమానికి పలువురు 50 వా వార్డ్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ..అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రధం చేశారు..

## పిల్లలు భర్తను. వదిలి వెళ్లి న షబానా



రేపల్లె (జనం రిపోర్టర్):రేపల్లె పట్టణము లోని 25 వ వార్డ్ నందు నివాసము ఉంటున్న షేక్ షబానా జమీర్, 21 సంవత్సరములు, /ముస్లిం అను ఆమెకు తన భర్త తో 2019 వ సంవత్సములో వివాహము జరిగినట్లు, వారికి ఇద్దరు అడ పిల్లలు సంతానము. ది 10.05.2025 వ తేదీ రాత్రి సమయములో షబానా తన పిల్లలను వదిలి వెళ్లిపోయినడని వెతికినా కనిపించ లేదు అని సోమవారం షబానా అత్త అయిన షేక్ గౌస్య ఇచ్చిన రిపోర్ట్ మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ ఎ మల్లిఖార్జునరావు అదేసముల మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దాది గోపాల్ యాదవ్



గుంటూరు(జనం రిపోర్టర్):ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన గుంటూరు పట్టణ 47 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు దాది గోపాల్ యాదవ్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి పల్లా శ్రీనివాస్ యాదవ్ గారు భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## ఆలయ కమిటీ చైర్మన్ ను సన్మానించిన రెడ్డి ఐక్య వేదిక సంఘం నాయకులు...




చిగురుమామిడి ( జనం రిపోర్టర్ ) :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా నియామకమై ప్రమాణ స్వీకారం చేసిన చోల్లేటి శంకరయ్యను, చిగురుమామిడికి చెందిన డైరెక్టర్ పూల లచ్చిరెడ్డిని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డిలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, మంత్రి పొన్న ప్రభాకర్ కు మంచి పేరు తేవాలని వారు కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి దేవి,సంఘం నాయకులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరసింహారెడ్డి,తదితరులు ఉన్నారు.

## సింగరేణి బంగ్లా ఏరియా దుర్గదేవి అమ్మవారి ఆలయం నందు వైశాఖ శుద్ధ పౌర్ణమిని సందర్భముగా లక్ష మల్లెల పుష్పార్చ కార్యక్రమం నిర్వహించిన అనిత లలిత్ కుమార్ ఆర్జీ-1 సేవా సమితి అధ్యక్షురాలు....



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:మే 12. సింగరేణి అధికారుల నివాసం బంగ్లోస్ ఏరియా నందు నెలకొన్న శ్రీ. దుర్గదేవి అమ్మవారి ఆలయం నందు వైశాఖ శుద్ధ పౌర్ణమిని సందర్భముగా లక్ష మల్లెల పుష్పార్చ కార్యక్రమాన్ని అనిత లలిత్ కుమార్ ఆర్జీ-1 సేవా సమితి అధ్యక్షురాలు ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ పి.పి సతీమణి విజయ వెంకటేశ్వర్లు, ఆర్జీ, 1,2, 3 అడ్రియాల జనరల్ మేనేజర్ల సతీమణులు, ఆలయ కమిటి సభ్యులు లేడిస్ క్లబ్ సభ్యులు పుష్పర్చన ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో లక్ష్మి అష్టోత్తర సహస్ర నామ పూజలు, లలిత సహస్ర నామ పారాయణం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా అనిత లలిత్ కుమార్ మాట్లడుతూ.. ప్రతి



ఏడాది వైశాఖ మాసంలో వచ్చు పౌర్ణమికి గొప్ప విశిష్ఠత కలదని అమ్మవారిని పూలతో పూజించడం వలన ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యములు కలుగుతాయని ప్రకృతి వైపరిత్యాలు తొలగిపోయి అందరు సుఖ సంతోషాలతో విలసీల్లుతారని, ప్రకృతి సస్యశ్యామలంగా ఉండి పాడి పంటలతో అభివృద్ధి చెందెందుకు ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు తీర్ధ ప్రసాదములు అన్నధానం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు లలిత్ కుమార్,బైద్య, వారి సతిమణులు ఉమా, సుధా, లలిత, సునీత, అలివేణి, కృష్ణ, సోనాలి, నిర్మల తదితరులు పాల్గోన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి:



శింగణమల( జనం రిపోర్టర్ ) : వైస్సార్సీపీ సమన్వయకర్త సాకే శైలజానాథ్..యుక్త వయసులోనే దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన మురళి నాయక్ సేవలతో భారతవాణి పునీతమైందని మాజీ మంత్రి వైస్సార్సీపీ శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ కొనియాడారు.పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి వెళ్లి జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులను డాక్టర్ సాకే శైలజనాథ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మురళి నాయక్ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశం కోసం మురళి నాయక్ చేసిన పోరాటం లక్షలాదిమంది యువతకు స్ఫూర్తినిచ్చిందన్నారు. వీర జవాన్ కుటుంబానికి వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని సాకే శైలజానాథ్ అన్నారు.

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సెలెన్స్ పురస్కారం....

## షిల్లాంగ్ లో జాతీయ స్థాయి సీఈవోల సమావేశంలో ప్రదానం....



రామగుండం:( జనం రిపోర్టర్ ) :రామగుండం: సింగరేణి భవన్, మే 12.బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో ఆదివారం సాయంత్రం జరిగిన 25వ. జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరపున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్, సంస్థ సీఎండీకి అందజేశారు.సింగరేణి సీఎండీగా శ్రీ ఎన్.బలరామ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేత ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళుతుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్ ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25వ.జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో కోలిండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎంసీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్ డి టి ని పరిరక్షించండి ప్రజా సంఘాల జె ఏయస్ పిలుపు




మడకశిర జనం రిపోర్టర్ :డి ఎచ్ పి ఎస్,బి సి వి,పి డి ఎస్ యు ఏ పి ఎం ఆర్ పి ఎస్,సిపిఎం, ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆర్ డి టి కి రావాల్సిన విదేశీ నిధుల కు క్లియరెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతూ మడకశిర పట్టణంలోని డాక్టర్ బి అర్ అంబేడ్కర్ విగ్రహానికి పులా హారం వేసి ర్యాలిని ప్రారంభించి మడకశిర పురవిధులగుండా అర్ధిటి నీ పరిరక్షించలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి మడకశిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆర్ డి టీ కి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ శివరామ కృష్ణా మాట్లాడుతూ రాయలసీమలో సామాన్యుడు నిత్యం కరువుతో యుద్ధం చేస్తున్నాడు,ఆకలితో, వేధించే అనారోగ్యంతో ఈ నేలమీద ప్రతి రోజు యుద్ధం చేసి జీవిస్తున్నాడు కులాలకు అతీతంగా బడుగు జీవుల బతుకు కోసం గత ముప్పై ఐదు సంవత్సరాలుగా పోరాడుతున్న అర్ధిటి సంస్థ ఉనికే ప్రశ్నార్ధకం అవుతున్న సంక్లిష్ట సమయం ఇది. ప్రజాసంఘాల మద్దతుగా మనమంతా నినదించాల్సిన సమయమిదన్నారు,డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు మాట్లాడుతూ లక్షలాది కుటుంబాలకు శాశ్వత గృహాలు నిర్మించి, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించి, క్రీడల్లో ప్రోత్సహిస్తూ, ఈ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మేమున్నామంటూ హాస్పిటల్లో నిర్మించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను హక్కున చేర్చుకుని నిత్యం వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధినేత దివంగత ఫాదర్ విన్సెంట్ టెర్రర్ గారికి మరి ముఖ్యంగా యధావిధిగా ఆర్డిటి సేవలను కొనసాగిస్తున్న మంచు ఫెర్రర్ గారికి సమాజంలోని ప్రతి ఒక్కరు అండగా నిలుస్తుండడం గర్వించదగ్గ విషయమని కేంద్ర ప్రభుత్వం ఇంతటి ఘనకీర్తి గల సంస్థకు నిధులను నిలిపివేయడం దారుణమన్నారు విదేశీ నిధులు నిలపడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఆశించిన ప్రగతి సాధించదని దేశంలో ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా కలిసి ఉంటేనే దేశం శాంతియుతంగా ఉంటుందన్నారు అందుకేచేయి చేయి కలుపి ఆర్ డి టి నీ రక్షించుకోవాలని పిలుపునిచ్చారు, బహుజన చైతన్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా విద్య, వైద్యం, మహిళా సాధికారికత, పొదుపు సంఘాలు, వికలాంగుల సంక్షేమం, గ్రామీణ కి క్రీడాకారులకు అధునాతన శిక్షణ, గూడు లేని నిరుపేదలకు గృహ కల్పన, ఇటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ పేదల జీవితాలు వెలుగు నింపుతున్న ఆర్డిటి సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో పేదల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాది ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ జిల్లాలతో పాటు అనేక ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు, ఓసి లో కూడా నిరుపేదలైన వారికి నిస్వార్ధ సేవలు చేస్తున్న ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ఎ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు, తదనంతరం మడకశిర సీనియర్ అసిస్టెంట్ మురళీ కి వినతి పత్రం అందించి సమస్యను ప్రభుత్వం దృష్టకి తీసికెల్లాలని కోరారు కార్యక్రమంలో బి సి వి నాయకులు కేంచప్ప,జడ్పీటీసీ సభ్యుడు భుతరాజు,ఉధగురు తిప్పన్న,పి బియాస్ యు నాయకుడు ఉమేషనాయక్, సి పి యం రామాంజినేయులు,ఎం శ్రీనివాస్ అమారాపురం నారాయణప్ప, గౌరిపురం టీ అర్ అంజి, మల్లికార్జున,మనూరు నారాయనప్ప, మఠం లక్ష్మీనారాయణ,యోగానంద,కృష్ణ, గోవిందప్పా,నాయకులు వాసీం,ప్రముఖ నాయకులు కెన్చప్ప,మంజునాథ్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రామంజినప్ప,తదితరులు పాల్గొన్నారు

## జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ....

సీటీ ఇంచార్జ్ అనిల్ కుమార్ ( జనం రిపోర్టర్ ) :హైదరాబాద్, 12: - హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీపెద్ద అంబర్ పేట్,( విశాల భారతి ):- భారతదేశంలోని ప్రజలందరూ గుండెలపై చేయి వేసుకొని హాయిగా నిద్రపోతున్నారు అంటే భారతదేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వీర పోరాటం కొనసాగిస్తున్న వీర జవాన్ల గొప్పతనమని సీఐ నాగరాజు గౌడ్ అన్నారు, పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించడంతోపాటు వీర మరణం పొందిన జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడుల్లో వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉంటారని ఆయన మరణానికి కారకులైన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అంతమందించడమే ఆయనకిచ్చే గొప్ప గౌరవం అని అన్నారు, భారతదేశానికి పాకిస్తాన్ ఉగ్రవాదులకు మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో తగిన జాగ్రత్తలు తీసుకొని జవాన్లను భారత పౌరులకు రక్షణ కల్పించాలని అన్నారు, ,
అనంతరం జై జవాన్ జై భారత్ భారత్ మాతాకీ
జై జై హింద్ అంటూ భారత జవాన్లకు తమ సంఘీభావం తెలియ చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ లో నినదించారు, ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ వెంకటరెడ్డి, ఎస్ఐ లక్ష్మి నారాయణతో పాటు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వివిధ కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com